# దక్షిణం వేప్ప వాటా

## బాసూ ప్రసాద్

రంగనాయకికి మొగుడి డబ్బు యావ అర్థం కాదు. ముసలితనంలో మూడోపెళ్ళి చేసుకొన్నప్పుడే తెలుసుకొని ఉండాల్సింది– పద్దాకా తగులుకొని ఉండకపోతే పడుచు పెళ్ళాం పక్కదారులు పట్టగలదని. అయినా ఆ మనిషికి రాత్రింబవళ్ళు మందులూ, మాకులూ నూరుతూ డబ్బు సంపాదిద్దామన్న తాపత్రయమే గానీ పెందరాళే పక్కకు చేరదామన్న ఇంగితం లేదు.

అప్పటికీ చెప్పి చూసింది నాకు డబ్బుకంటే మిమ్మల్ని అంటిపెట్టుకొని ఉండడమే ఎక్కువ సంతోషాన్నిస్తుందని! ఆచారి కొట్టి పారేశాడు– "నీకంటే ముందు ఇద్దరు పెళ్ళాలతో వేగాను. పెళ్ళయిన ఏడాదివరకే ఈ కబుర్లన్నీ. ఆ తర్వాత మోజులు తీరాలంటే కాసులు రాల్సాల్సిందే. నేను తయారుచేసే ఆయుర్వేదం మందులకి గిరాకీ ఉన్నన్నాళ్ళూ నాలుగు డబ్బులు వడుక్కోవాలి. మన హస్తవాసి తగ్గిందని మాటొచ్చాక పలకరించే దిక్కుండరు. ఎక్కడెక్కడి పత్రాలు, గ్రంథాలూ తిరగేసి మందులు తయారు చేసి ఇస్తున్నాను. కాబట్టే ఇంత డిమాండు. సిరి కలిసొచ్చే వేళ అది వదులుకొని పెళ్లాంతో సరసలాడుకుంటూ కూర్చుంటే, ఆ తర్వాత నువ్వే తప్ప పడతావు; దెప్పి పొడుస్తావు."

తను వాదించింది– 'అందరు ఆడాళ్లు ఒకలాటి వాళ్లు కాదని' ఆ మాట కొస్తే తనకేమి కొత్త కాదు. తల్లిదండ్రులు ఉన్నవాళ్ళే అయితే మూడో పెళ్లి వాడికి ఎందుకు కట్టబెడతారు? పెళ్లి కాకుండానే జీవితం వెళ్ళమారిపోతుందేమో, అందం, ఆడతనం పుష్కలంగా ఇచ్చిన ఆ దేవుడు అవి ఎవరికీ ఉపయోగపడకుండానే తీసుకుపోతాడేమోనని భయపడింది.

అదృష్టవశాత్తూ ఎవడో ఒక మగాడు తాళి కట్టడం, తన తాపం తీర్చడం జరిగింది. వయసు పెద్దదే అయినా ఆచారి శారీరకంగా గట్టివాడే. గట్టిదనంతోనే తనను ఆకట్టుకొన్నాడు. స్వయంగా చేసే మందులు సేవించడం వల్లనే అలా ఉండగలుగుతున్నాడేమో! నిజానికి ఈయన తయారు చేసే కామ ప్రవర్ధక మందులకు మంచి డిమాండుట!

అందుకే ఊపిరి సలపనంత పని. తను అక్కడ ఊపిరి బిగబట్టుకుని వేచి ఉన్న విషయం పట్టించుకోనంత పని ఆయన దేన్నైనా పొడి, పొడి చేస్తున్నా, కల్వం నూరుతున్నా తనకేమేమో ఆలోచనలు! రాత్రి పొద్దు పోయే దాకా ఇవన్నీ చేసి వచ్చి ఆయన కాళ్ళు పీకుతున్నాయి. చేతులు తీపుతున్నాయంటే ఎలా? ఎదుటి వాళ్ళ తీపులు పట్టించుకోవాలా? వద్దా? లేక ఎవరి దారి వాళ్ళే చూసుకోవాలని అర్థమా?

* * *

తన అవస్థ చూస్తే తనకే జాలి వేసింది. నాయుడికి కళ్ల ముందు జాంపళ్ళు ఊగుతూంటే పళ్లు లేని ముసలాడు చొంగకార్చుకున్నట్లనిపించింది. ఆచారి గారి ఇంటికి మందు కొచ్చి రంగ నాయకిని చూసినప్పుడల్లా కొరుక్కుతినాలనీ, కొల్లగొట్టి తీరాలనీ కోరిక పుట్టుకొచ్చేది. కాని భయం. 'తను సుఖ వ్యాధుల కోసం మందు పుచ్చుకుంటున్నట్టు ఆచారి గారు భార్య దగ్గర చెప్పివుంటే?'

అడ్డమైన వాళ్ళ వెంట పడే ఆంబోతు వను కుంటుందేమో! 'విలువ తెలిసి నీ దగ్గరికొచ్చేను' అంటే ఏ ఆడదేనా హర్షిస్తుంది కానీ 'ఎవ్వరైనా నా కొకరే' అంటే ఏం మెచ్చుతుంది? తనకీ ఉచ్చం, నీచం తెలియక కాదు. అవసరం అలాంటిది. ఒళ్ళు చేసే మారాం అలాంటిది. గారం గజ్జెల కేడిస్తేమరి ఆ గజ్జెల దాన్ని అప్పగించాల్సిందేగా! సందు చూసి ముందడుగు వేస్తే రంగ నాయకి పొందుకొస్తుందా! చిందులేస్తుందా? ఒకే వీధిలో ఉంటున్న వాళ్ళం కూడా, కాపురం ఉంటున్న చోట అల్లరి పడితే రేపు తలెత్తుకు తిరగడం ఎలా?

పదిమందిని చూసిన వాణ్ణి కాబట్టి రంగ నాయకి కళ్లలో ఆకలీ, ఆహ్వానం కనబడకపోలేదు. ముసలి మొగుడు పెళ్ళాం కాబట్టి అందివచ్చే పండులా అనిపించడంతో ఆశ్చర్యమూ లేదు. కాని ఆచారి దానికి తగ్గ బందోబస్తు ఏదో చేసుకునే వుంటాడు. ఊళ్ళో అందరికీ మందులిచ్చేవాడు తన శక్తి పెరగ డానికో, ఆమెకు ఆసక్తి తరగడానికో మందులు పాడకుండా ఉంటాడా?

అందుచేత పెదాలు తడుపుకుంటూ వెకిలి చూపులు చూడడం తప్ప తనకి వేరే దారి లేదు అనుకొంటున్నప్పుడు ఓ రోజు అనుకోకుండా ఓ అవకాశం వచ్చింది. ఓ మధ్యాహ్నం వెళ్లి ఆచారి గారు కనబడకపోతే–

"ఆచారి గారు లేరాండీ" అనడిగాడు.

"ఆయనతో పనుండి వచ్చారా?" అంది రంగ నాయకి నొక్కుతూ

"ఆయనతోనే కదండీ పని. వేరెవరితో ఉంది కనక"అన్నాడు ఆశగా చూస్తూ.

"కలిపించుకుంటే అందరితోనూ పని బడుతుంది."

"కలవనిస్తేగా కలిపించుకోడానికి"

ఆ మాట నిజమే ఎవ్వరైనా ఇంటికి రాగానే ఆచారి 'లోపలికెళ్ళు' అంటూ తరిమేస్తాడు. అతను ఇల్లు కదిలే సందర్భాలుఅరుదు. ఇక కావాలన్నా అవకాశం చిక్కేదెలా?

కొంచెం సేపాగి "మందు చాలా కాలంగా తీసుకుంటున్నట్టున్నారు. ఈ రోగం కుదిరినట్లేనా?" అందామె చిలిపిగా.

అతడు నవ్వి "మీ వారి హస్తవాసి అలాంటిది" అన్నాడు.

"ఇకమీదైనా జాగ్రత్తగా ఉంటారా?"

అతను గతుక్కుమని, "మీ కన్నీ చెప్పేసారా?" అన్నాడు ఆందోళనగా. "ఆహా! అందుకనే పత్యం జాగ్రత్తగా తీసుకోమంటున్నాను."

"అంటే?"

"బజార్ల వెంట బడకుండా ఇరుగూ, పొరుగూతో సరిపెట్టుకోమని" అంది పెదవి నొక్కుకుంటూ.

అతనికి ధైర్యం వచ్చింది. వాళ్ళెవ్వకోవద్దూ?" అన్నాడు ఆమెని ఎగాదిగా చూస్తూ.

"కృషితో నాస్తి..."

"రసికులే"

"అందుకేనా మందులు అవసరం వచ్చాయి. ఆఫ్ కోర్సు, ఇప్పడవన్నీ తగ్గిపోయాయనుకోండి. బలానికి మందులు తీసుకుంటున్నాను.

"బలం సంపాదించి ఎవరి ఏరావ గుమ్మరిద్దామని?!" అతడు ఆమె వక్షంకేసి చూసాడు. ఘనంగా వుంది.

ఆమె పైట సర్దుకుని "మీరు చూపుల్లోనే ఆ పని చేసేసేట్టున్నారు. వేళా, పాళా అక్కర్లేదా?"అంది.

"ఏ వేళకు రమ్మంటారు పోనీ" అన్నాడు చేయి పట్టుకుని.

చేతిని సుతారంగా వదిలించుకుంటూ గురువారం సాయంత్రం ఆయన భజనకు వెళ్తారు. ఇంట్లోకి రాకూడదని చెప్పి నేను ఇంటి పట్టునే ఉండి పోతాను. మీరొస్తే ఏదైనా ఉపాయం ఆలోచించి ఉంచుతాను. ఇప్పటికి వెళ్లి రండి." అంది తలుపు మూసేస్తూ.

ఇన్నాళ్ళు రంగ నాయకిని చూస్తే గుటకలు మింగినా ఇవాళ ఆమె చూపిన చొరవ మింగుడు పడలేదు నాయుడికి. 'దేని కదంతా? కొంగు పరవడానికా? కొంగున కట్టుకుని ఆడించడానికా? తన సంగతి తెలిసీ తనంటే ఎందుకు తపించాలి? ఏమో ఏ కారణం ఉందో? నలుగుర్ని రుచి చూసిన వాడే నారీ హృదయం తెలిసిమసలు కొంటాడని అనుకొందేమో! అవకాశం రావాలే గానీ ఆమెను నిరాశపరచడం జరగదు' అనుకొన్నాడు నాయుడు.

గురువారం సాయంత్రం అతను వెళ్ళగానే ఆమె మధ్య గది లోకి తీసుకు పోయింది. అతను

తనివి తీరా గట్టిగా కౌగలించుకొన్నాడు కాని ఆమె, సుతారంగా విడిపించుకొంటూ, చిరునవ్వు నవ్వుతూ.

"మీరింకా బలానికి మందులువాడాలి కాబోసు" అంది.

ఒక్కసారి మనస్సు చివుక్కుమంది. ఆమె అన్న మాట నిజమే. ఆమె అవయవ సౌష్ఠవానికి తను చాలడేమో. తనకీ నలభై దాటాయి. పెళ్ళాం తృప్తి పడకపోయినా నోరు విప్పి చెప్పదు. డబ్బు పుచ్చుకుంటారు కాబట్టి బయటివాళ్ళు తృప్తి నటిస్తారు. కాని అలాటి మొగమాటం ఈమెకేముంది? ఉన్న నిజం చెప్పేసింది.

"ముందు చాలా దార్ఢ్యంగా ఉండేవాణ్ణి. ఈమధ్య జబ్బు పడి..."

"నాకు తెలుసు మీ జబ్బులు, ఛాతీ చూస్తేనేనాకు సై అంటే సై అనేట్టున్నారని అర్థం చేసుకున్నాను. ఈ వీధిలో మీ అంత తెగింపు కూడా ఎవరికుంది కనక! కానీ నా బాధ నాది. వాటేసుకొంటే ఒళ్లంతా హూనం చేసే వాడు కావాలి నాకు."

"నిజమే మరి. ఆచారి గారి నడిగి మరో మందు.."

"ఆగండాగండి. ఆయన మందు తీసుకుని, బలం చేకూర్చుకొని వచ్చే దాకా మనకు ముద్దూ, ముచ్చటా ఉండొద్దా?"

"ముచ్చట మాటెలా ఉన్నా ముద్దులు మాత్రం..."



"మీ ఉబలాటం నాకు తెలియదా? అందుకనే నేనొకటి చెప్తా? జాగ్రత్తగా వినండి ఇదిగో తాళ పత్రం మా పుట్టింట్లో ఉన్న తంత్ర గ్రంథాల్లో దొరికింది. మూల గుంట ఆకు ఏకాదశి నాటి రాత్రి కోసి, శ్మశానంలోకి వెళ్ళి దాన్ని నూరి..."

"ఆ వివరాలన్నీ ఎందుకులే, అవన్నీ చేస్తే ఏమౌ ప్తుంది?"

"ఆ మందు సేవిస్తే మగాడికి అమోఘమైన శక్తి వస్తుంది. ఏ ఆడదైనా తగులుకుందంటే ప్రాణం పోయినా విడిచి పెట్టదు. దానిదైనా సరే, వాడిదైనాసరే వాడి శూనిక్కూడా అంత డిమాండు అన్నమాట!"

"అయ్య బాబోయ్. మరి ఆ మందు ఎక్కడ? ఎలా?"

"వస్తున్నానుండండి. ఇది పట్టుకెళ్ళి మా ఆయన కిచ్చి మందు తయారు చేయమనండి. కోరినంత డబ్బు ఇస్తాననండి. ఆయన డబ్బాశ కొద్దీ ఒప్పుకుం టాడు. మొత్తం ఆరు మోతాదులు, అంటే ఆరు ఏకాదశులు రాత్రిళ్ళు ఈయన గంటా రెండుగం టలు ఉండరు. మనక్కావస్త ఏకాంతం. ఆయనక్కడ శ్మశానంలో పొడి చేస్తూ, తడి చేస్తూ ఉంటే ఆ పని మీరు ఇక్కడ చేద్దురు గాని" అభినయ సహితంగా వివరించింది రంగ నాయకి.

నాయుడు వెర్రెక్కి పోయాడు. "బ్రహ్మాండంగా వుంది. ఎంత డబ్బు కావాలన్నా పడేస్తాను. ఏదీ ఆ తాటాకు పత్రం?"

"ఇదిగో, ఎవరో సాధువిచ్చేడని చెప్పండి."

నాయుడికి హఠాత్తుగా సందేహం వచ్చింది... "ఈ మందు మీ ఆయన కూడా తీసుకుంటే...? అప్పుడు నా దగ్గరకి రావా?"

రంగ నాయకి మొగం ఎర్రబడింది "ఏమిటి మీ ఉద్దేశ్యం? ఆడదానికి ముందు మాంసం ఉంటుందని తప్ప దాని వెనక మనసు కూడా ఉంటుందని మీ మగవాళ్ళకు ఎప్పటికి అర్థమవు తుంది? మనసుపడి మీ దగ్గరకు వస్తే లోకువై పోయానన్న మాట. మీ దగ్గరకు ఎందుకు రావా లన్న సందేహం రాలేదా? మందూ వద్దు, విందూ వద్దు. వెళ్ళి రండి." అని ఏడుస్తూ తాటాకు పత్రం లాక్కోబోయింది.

నాయుడికి ఏడుపు వచ్చింది. అందివచ్చినది అంతర్ధానమయిపోయినట్టనిపించింది. కాళ్ళు పట్టు కున్నాడు. ఒట్లువేశాడు. రంగ నాయకి హృదయమే తప్ప శరీరం అక్కర్లేదన్నాడు; తను రానిచ్చినంతవరకే వస్తానన్నాడు.

చివరకి రంగ నాయకి శాంతించింది. పెదాలపై చిన్న ముద్దు పెట్టి పంపించింది.

* * *

నాయుడు ఇచ్చిన తాళ పత్రం ఆచారి ...గా చూశాడు. 'ఇందులోని మందులన్నీ అర్ధరాత్రి పూజలెందుకు? పత్రం ...

తిరగని మంత్రాలు పఠించాలనడం ఎందుకు? తంత్ర పూజలంటే ఇంతేకాబోలు. ఎందుకొచ్చిన గొడవ అనుకోన్నా నాయుడిస్తానన్న సొమ్ము విన్నాక కాదన బుద్ధి కాలేదు. పనిలో పనిగా ఒక గంట లేటయినా ఎన్నువ మోతాదులో చేసుకుంటే నాయుడిలాంటి వాళ్ళకు డబుల్ రేటు కమ్ముకుని ఇంకా డబ్బు చేసుకోవచ్చు.

మరి రంగ నాయకిని రాత్రి విడిచి పెట్టి వెళ్ళడం ఎలా? అసలే తలుపులూ, గడియలూ సరిగ్గా లేవు. పక్కింటావిడ్ని సాయం పడుకో మంటే? వద్దు. అర్ధరాత్రి శ్మశానంలో పూజలని తెలిసిం దంటే చేతబడి చేస్తున్నాననుకొని గొడవ చేస్తారు. రంగ నాయకే ఎలాగోలా జాగ్రత్తగా ఉంటేసరి!

నాయుడు పెద్ద మనిషే. మోతాదు ఇవ్వగానే దాని డబ్బు చేతిలో పెట్టేస్తున్నాడు. రెండు మోతా దులు సరిగ్గా పడ్డాయి. మూడో మోతాదు చేస్తున్నప్పుడే ఇబ్బంది వచ్చి పడింది.

శ్మశానానికి వెళ్ళాక చూస్తే కల్వం కనబడలేదు. సంచీలో పెట్టినట్టే గుర్తు ఎలా మిస్సయిందో! ...సురోమంటూ ఇంటికి తిరిగి రాక తప్పలేదు.

> "మరి నువ్వు అలా పెదాలు బిగించి కూచుంటే నా పెదాలు పెట్టి బిగించ బుద్ధేస్తుంది..."
> "మరా పని చేయరేం? ఆయన తిరిగొచ్చేదాకా కూచుంటారా?"

తలుపు తట్టబోతుండగా నాయుడు నవ్వు విన బడి ఆగిపోయాడు.

అమ్మదొంగా! ఇద్దరూ కలిసేనన్నమాట. ఎంత కాలంగా సాగుతోందో! ఎంత దూరం పోయిందో! ఓపిక పడితే అన్నీ తెలుస్తాయి..."

"మీ ఆయన్ది అమకొంటార్లే" నాయుడు అన్నాడు. "ఆయన నవ్వరు. వచ్చే టైములో మందులు మారుకుంటే నాలుగు డబ్బులు వస్తా యనుకొంటారు."

"పోనీ నవ్వు నవ్వు. నవరత్నాలు రాలతాయి"

"మా ఆయన్తో అనేరు! ఆ నవరత్నాలు అమ్ము కోగలరు" మనస్సు చివుక్కుమంది 'తనంతటి ధన పిశాచా?'

"మరి నువ్వు అలా పెదాలు బిగించి కూచుంటే నా పెదాలు పెట్టి బిగించబుద్ధేస్తుంది."

"మరా పని చేయరేం? ఆయన తిరిగొచ్చేదాకా కూచుంటారా?"

పీసాలోంచి బిరడా తీసినచప్పుడు వినబడింది.

"పైన పెదాలు పనిచేస్తుంటే కింద చేయి కూడా పని చేయ్యాలా? ఏమిటది వెదుకుతోంది. లంగా బొందా?" అంటోంది రంగ నాయకి.

"మరి? ఎన్నాళ్ళైనా పైపైనే సరిపెట్టుకోమం టావా?"

"అదిగో మళ్ళీ మాట తప్పుతున్నారు. నేనెప్పడంటే అప్పడే అన్నారు కదా. నేను మాత్రం అసలొద్ద న్నానా? ఆ మందు ఆరు డోసులు అయ్యేక అంటున్నాను. మన ప్రథమ సమాగమం చిరస్మర ణీయంగా ఉండాలి, ఎన్ని జన్మలైనా సరే. అది తలువుకు రాగానే పులకింతలు రావాలి. ఒళ్ళు పులిసిపోయినది గుర్తుకు రావాలి. ఆరు డోసులు అయ్యే దాకా ఆగాల్సిందే".

"సరే, నీ ఇష్టమే కానీ..."

ఆచారికి విషయం అర్థమయ్యింది. జరిగిన దేదో జరిగింది. జరగబోయేది ఆపితే మంచిది. తలుపు తట్టి అల్లరి పెట్టి అల్లరి పడే బదులు ఓ గంటాగి వస్తే మంచిది. పది మందికీ తెలిస్తే తననే తప్పుబడతారు. ఈ వయసులో పెళ్ళాడినందుకు. ఎవరూ జాలిపడరు. నిజానికి తనదీ తప్పుంది. అప్పటికీ రంగనాయకి చెప్తూనే ఉంది. డబ్బు కాదు నాకు కావాల్సినది మనిషేనని" వెంటనే ఇల్లు మార్చేసి నాయుడికి దూరంగా వెళ్ళిపోవాలి. మందు, గిందూ చెయ్య నని చెప్పేయాలి. డబ్బుకి కక్కుర్తి పడితే, పెళ్ళాం దక్కదు!

ఇల్లు మారుద్దామని మర్నాడు భర్త చెప్పినప్పుడు రంగ నాయకి నవ్వుకుంది. తను కల్వం దాచేసి, మంచి పని చేసిందని. తన మొగుడిని తనదగ్గరకు రప్పించుకొనే పథకానికి తెలియకుండా సాయపడిన నాయుడికి మనస్సులోనే కృతజ్ఞత లర్పించింది.

ఇదీ రంగనాయకి కథ. మళ్ళీ అర్జెల్లకు తిరిగి వచ్చే సరికి రాజ్యలక్ష్మమ్మ కనబడింది.